జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 28-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 381 పేజీలు: 4 వెల : రూ.7

* జగన్ సమావేశానికి డుమ్మా * జిల్లాలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ధర్మాన గైర్హాజరు * శ్రీకాకుళం నియోజకవర్గంలో నడిపించే నాథుడు ఎక్కడ * వైసీపీ కేడర్‌లో అసంతృప్తి * శ్రీకాకుళం వైసీపీ రాజకీయాల్లో శూన్యతకి దారితీస్తున్న మౌన రాజకీయాలు

# ధర్మాన, తమ్మినేని.. మౌన వ్రతం





**(జాతీయ వార్త ప్రత్యేక ప్రతినిధి - శ్రీకాకుళం)**

శ్రీకాకుళం జిల్లా వైసీపీ నేతలు మునుపంతా బలంగా గర్జించినవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎదురు వచ్చిన ప్రతి ఒక్కరిని మట్టికరిపించినవారు. కానీ ఇప్పుడు అదే నేతలెక్కడ? అదే కార్యకర్తల ధీమా ఎక్కడ? గత ఎన్నికల్లో ఓటమి తరువాత ఒక్కొక్కరుగా అడ్రస్ లేకుండా పోతున్నారు. ఇంటి గుమ్మం దాటడం కూడా భయంగా మారిపోయింది. కేసుల భయమా? పరాజయ పరాభవమా? నిన్నటికి నిన్న పార్టీ పెద్ద వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలతో తాడేపల్లిలో కీలక సమావేశం నిర్వహించారు. దీనికి జిల్లా నుంచి రాజకీయ ఉద్దండులైన ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం గైర్హాజరయ్యారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన సీదిరి అప్పలరాజు కూడా కనిపించలేదు. అసలు జరిగిందేమిటి?

2019 ఎన్నికల్లో రెండు స్థానాలు మినహా శ్రీకాకుళం జిల్లా మొత్తాన్ని కైవసం చేసుకున్న వైసీపీ 2024లో మాత్రం కూటమి చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ఒక్కటంటే ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది. ఓటమి తర్వాత పార్టీ నాయకుల్లోని ఉత్సాహం ఆవిరైపోయింది. ముఖ్యంగా తమ్మినేని సీతారాం, ధర్మాన ప్రసాదరావు వంటి కీలక నేతలు సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. మొత్తానికి ప్రజలకి దగ్గరగా ఉండాల్సిన నేతలు నేటి రాజకీయాల్లో గాలిలో కనిపించకుండాపోయారు.

## కేసుల భయంతో ఇంటికే పరిమితి

అధికారంలో ఉన్నప్పుడు అధికార బలం మీద అణగదొక్కిన వైఎస్ఆర్ సీపీ లోని నేతలు ఇప్పుడు వరుసగా కేసుల్లో చిక్కుకుంటూ విచారణలు ఎదుర్కొంటున్నారు. పలువురు అరెస్టుకూ లోనవడంతో మిగతా నేతలపైనా భయం అలుముకుంది. అందుకే కొందరు నిశ్శబ్దం, మరికొందరు వైరాగ్యం తీసుకున్నారు. అసలు పార్టీకి భవిష్యత్తు ఉందా? అన్న చర్చలే మొదలయ్యాయి.

## తమ్మినేని, ధర్మాన... ఎక్కడున్నారు?

తమ్మినేని సీతారాంను ఆమదాలవలస ఇన్‌చార్జ్ పదవిలో నుంచి తప్పించి కొత్త నేతకు అవకాశం ఇచ్చింది అధిష్టానం. అప్పటి నుంచి ఆయన పార్టీకి దూరంగా ఉంటున్నారు. స్పీకర్ పదవిలో ఉండగా వివాదాల్లోనూ చిక్కుకోవడంతో ఆయన రాజకీయ పునరాగమనంపై నిశ్చితత లేదు. ధర్మాన ఓటమి తర్వాత కనీసం ఒక్క ఉద్యమ కార్యక్రమంలోనైనా పాల్గొనలేదు. పార్టీ కార్యాలయంలో కనీసం సమావేశాలు కూడా జరగడం లేదు. అప్పలరాజు మాత్రం అప్పుడప్పుడూ రోడ్డెక్కి హంగామా చేస్తున్నారు. ఓటమి నుంచి పాఠం పట్టుకోవడం లేదు. గతంలో ఓ పోలీస్ అధికారిపై ఆయన చేసిన బెదిరింపులు, సోషల్ మీడియాలో వైరల్ కావడం పార్టీకి మరింత చెడ్డ పేరు తెచ్చింది.

## క్యాడర్‌లో నిరాశ, పార్టీకి దిక్కెవరు?

నమ్ముకున్న నేతలు ఒకదిశగా, కార్యకర్తలు మరో దిశగా వెళ్లిపోతున్నారు. కార్యకర్తలకు ఇప్పుడు ఒక్క అండ కూడా లేదు. పార్టీ కార్యకలాపాలు మళ్లీ ప్రారంభించేలా నేతలు కనపడకపోవడంతో క్యాడర్ తీవ్ర నిరాశలో ఉంది. "ఎవరూ కనిపించకపోతే... ఆ దేవుడే దిక్కు!" అనే స్థితి దాపురించింది.

## ఇంకా అవకాశం వస్తే వస్తారా? రాజకీయ సన్యాసమా?

పలు సీనియర్ నేతలు ఇప్పటికీ రాజకీయ సంస్కారం చూపించకపోవడంతో మరికొంతమంది 'ఒకవేళ పార్టీ అధికారంలోకి వస్తే పోటీ చేస్తాం... లేదంటే నిష్క్రమిస్తాం' అన్న ధోరణిలో ఉన్నారు. కార్యకర్తలు మాత్రం రోజురోజుకీ తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. రాజకీయాలు శాశ్వతం కావు. కానీ ప్రజలు వేసే తీర్పు శాశ్వత బుద్ధి నేర్పుతుంది. అధికార కాలంలో చేసిన తప్పులకు, మౌనంగా మిగిలిన నాయకత్వానికి పార్టీ భవిష్యత్తు ఎంత ప్రమాదంలో ఉందో మొన్నటి ఎన్నిక చెబుతోంది.



# జయహో.. జగన్నాథ

* మందిరం నుంచి జనంలోకి
* రథంపై గుండిచా మందిరానికి ఊరేగిన జగన్నాథ, బలభద్ర, సుభద్రదేవి
* స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**శ్రీకాకుళం, జూన్ 27(వార్త):** జగన్నాథ రథయాత్రను జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగన్నాథ, బలభద్ర, సుభద్ర విగ్రహాలను పూజలు చేసిన అనంతరం రథంపై ఎక్కించారు. శ్రీకాకుళం నగరంలోని బొందిలీ పురం జగన్నాథ మందిరం నుంచి ఇల్లిసిపురం గుండిచా మందిరానికి ప్రత్యేక రథంలో స్వామి వారిని ఊరేగించారు. మేళతాళాలు, తప్పెటగుళ్ళు, కోలాటం, తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ స్వామి వారిని రథంపై తరలించారు. గుండిచా మందిరంలో స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు సుభాష్ చంద్ర పండా ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. శనివారం నుంచి తొమ్మిది రోజులు పాటు స్వామివారు వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారని నిర్వాహకులు బాలు పాణిగ్రాహి తెలిపారు. రథయాత్రలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ ఈశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# దివ్యాంగులను.. ఆదుకుంటాం

* వారి ఆత్మవిశ్వాసానికి సెల్యూట్
* కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
* 800 మందికి పరికరాల పంపిణీ

**శ్రీకాకుళం, జూన్ 27(వార్త):** దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకుని అండగా నిలుస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక సన్ రైజ్ హోటల్‌లో ఎయిర్ పోర్ట్ అథారిటి అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. రూ.3.20 కోట్లతో 43 రకాల 1230 పరికరాలను 800 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ అథారిటీ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతలో భాగంగా అలీంకో సంస్థ సహకారంతో వివిధ రకాల కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, 2000 ఉన్నటువంటి పెన్షన్‌ను 6000కు ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచారన్నారు. ప్రత్యేకంగా వాట్సాప్ గవర్నెన్స్ కూడా చూసుకుంటే, దివ్యాంగులకు ఇంటికే సర్టిఫికెట్లు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి పలు ప్రత్యేక శిబిరాలను దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసి ఎటువంటి పరికరాలు వారికి కావాలో తెలుసుకున్నామన్నారు. 1283 పరికరాలకు 802 మందికి సమకూర్చామని చెప్పారు. 353 మంది దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లను అందజేశామని తెలిపారు. సుమారు ఆరు కోట్ల వరకూ ఖర్చు చేశామన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి దివ్యాంగులను ఆదుకుంటామన్నారు. వారిలోని ఆత్మవిశ్వాసానికి సెల్యూట్ చెబుతున్నానన్నారు. ఈ కార్యక్రమానికి ముందుకువచ్చిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ విపిన్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగులు రెగ్యులర్ గ్రీవెన్స్‌కి వెళ్ళినప్పుడు వాళ్ళకి అనేక ఇబ్బందులు వస్తున్నాయని తెలుసుకుని వారి కోసం మూడో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్‌ను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వానికి వికలాంగుల పట్ల, సమాజంలో వెనుకబడినటువంటి వర్గాల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, దివ్యాంగులు వారికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి కోసం గ్రీవెన్స్ కేంద్రానికి ర్యాంపు వేయించడం జరిగిందని తెలిపారు. శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ ఈ ఏడాదిలో మూడోసారి దివ్యాంగుల కోసం పరికరాల పంపిణీ చేపట్టడం గొప్ప విషయమన్నారు. నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పౌర విమానయాన సంస్థ చైర్మన్ విపిన్ కుమార్, హెచ్ఆర్ మెంబర్ హెచ్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, ఇండియా టర్న్ పింక్ సంస్థ ఫౌండర్ ఆనంద్ కుమార్, డిసిఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, డిసిసిబి చైర్మన్ ఎస్.సూర్యం, వంశధార చైర్మన్ అరవింద్, రిటైర్డ్ ఆర్డిఓ పిఎంజే బాబు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 30లోగా గ్రేడ్-3 ఏఎన్ఎంలకు బదిలీలు

**ఆమదాలవలస, జూన్ 27(వార్త):** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శ్రీకాకుళం డీఎంహెచ్‌వో కార్యాలయంలో గ్రామ/వార్డు సచివాలయాలు గ్రేడ్ 3 ఏఎన్ఎంలకు బదిలీల ప్రక్రియ చేపట్టారు. ఈ మేరకు ఆ సిబ్బంది శుక్రవారం దరఖాస్తులు అందజేశారు. దీనిపై ఆ కార్యాలయ ఏవో మాట్లాడుతూ ఈనెల 30లోపు బదిలీల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. నిబంధనల ప్రకారం జరుగుతాయని తెలిపారు.



## 200 కుటుంబాలతో..
# చీపురుపల్లి సర్పంచ్ జనసేనలో చేరిక



**మెళియాపుట్టి, జూన్ 27(వార్త):** కూటమి ప్రభుత్వ నేతృత్వంలో రాష్ట్రంలో జనసేన పార్టీ చేపడుతున్న పనులకు ఆకర్షితులై భవిష్యత్తు కాలంలో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని ధ్యేయంతో చీపురుపల్లి సర్పంచ్ ఈశ్వరరావు తన అనుచరులు 200 కుటుంబాలతో కలిసి వైసీపీని వీడి సుడా చైర్మన్ రవికుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు నందిగాం సింహాద్రి, వార్డ్ సభ్యులు తదితరులు ఉన్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్మాణ ప్రారంభమైనా నేటి వరకు పాలకులు ఇచ్చిన వాగ్దానాలలో చాలావరకు నేటికీని నెరవేరలేదని, నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి రావాల్సిన పరిహారం అందించే ఏర్పాటు చేయాలని సర్పంచ్ యవ్వారి ఈశ్వరరావు సుడా చైర్మన్ రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన నిర్వాసితుల ప్రతి సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ నాయకులు చంద్రమోహన్, కోత పూర్ణచంద్రరావు, గేదెల చైతన్య, బాలరాజు, దొర విజయ్‌కుమార్, రాజాన మోహనరావు, సవర రామ్మూర్తి, చింతల ప్రశాంత్, సవలాపురం చంటి, లక్ష్మీపురం కిరణ్ కుమార్, పత్రి మణికంఠ, డోల క్రాంతికుమార్, కేశవరావు, బురగాన సత్యనారాయణ, వాకాడ గణేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి




**పలాస, జూన్ 27(వార్త):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలను ప్రైవేటీకరించే ఆలోచనను తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.యస్.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పలాసలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ మేం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 107, 108 జీవోల ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్తిగా ఉన్న 17 మెడికల్ కళాశాల పనులు పూర్తి చేయకపోగా మెడికల్ కళాశాలలను ప్రైవేటీకం ణకు పూనుకుందన్నారు. మెడికల్ కళాశాలల భూములు 60 సంవత్సరాలకు కార్పొరేట్ శక్తులకు లీజుకి ఇచ్చే ప్రయత్నాలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధీనంలో మెడికల్ కళాశాలలో నిర్వహించలేమని జాతీయ మెడికల్ కౌన్సిల్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం సరైన నిర్ణయం కాదన్నారు. తక్షణమే విరమించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య, వైద్య రంగాలు ప్రైవేటీకరణతో ఇప్పటికే విద్య మార్కెట్లో అంగడి సరుకుగా మారిందని వాపోయారు. చదువుకున్న వాడిది పోయి చదువు కొనుక్కున్న వాడిది విద్యగా మారిందని, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను విరమించుకొని 107 ,108 జీవోలు తక్షణమే రద్దు చేయాలని, అసంపూర్తిగా ఉన్న 17 మెడికల్ కళాశాల పనులు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జులై మొదటి వారంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్, పవన్ ,సోమేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల నిరసనను అడ్డుకున్న పోలీసులు

**పలాస, జూన్ 27(వార్త):** తమ సమస్యలు పరిష్కారం కోసం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేపడుతున్న నిరసనను శుక్రవారం ఉదయం పోలీసులు అడ్డుకున్నారు. నిరసన, ర్యాలీ చేసేందుకు వీలు లేదని పోలీ సులు చెప్పడంతో వారికి..పారిశుధ్య కార్మికులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని శాంతి యుతంగా నిరసన చేస్తుంటే పోలిసుల జోక్యం ఎందుకని పారిశుధ్య కార్మికులు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా పోలీసులు, మున్సిపల్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి, యూనియన్ నాయకులు సిహెచ్ మురగన్, కె.వెంకట్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని పోలీస్ నిబంధనలు పలాసలోనే అమలు చేస్తూ ప్రజల




హక్కులను పోలీసులు హరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో బి కూర్మారావు, యం రవి, పి బాలకృష్ణ, కె ఈశ్వరరావు, యస్ తిరుపతి, ఢిల్లీ, ప్రకాష్ ముఖి, యస్ శంకర్, యస్ లక్ష్మి, ఉషా, గులాబీ యస్ రమేష్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## శిక్షణా తరగతుల సమయం మార్చండి

**సరుబుజ్జిలి, జూన్ 27(వార్త):** రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం పాలకొండ వెళ్తూ సరుబుజ్జిలి సచివాలయంలో జరుగుతున్న మహిళల శిక్షణా తరగతులను పరిశీలించారు. పలువురు మహిళలు శిక్షణా తరగతుల సమయాన్ని కుదించమని మంత్రిని కోరారు. అధికారులతో సంప్రదించి అవకాశం ఉంటే సమయం మదింపు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివాల సూర్యనారాయణ, మండల టీడీపీ యువత అధ్యక్షుడు ధవళ సింహాచలం, ఉమామహేశ్వరరావు, టీడీపీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కనీస వేతనాలు అమలు చేయాలి



**పలాస, జూన్ 27(వార్త):** ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి డిమాండ్ చేశారు. పలాస మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈవో చెరుకుపల్లి సత్యంకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం సంఘం నాయకులు పి.భూదేవి పాత్రో, వై.మణమ్మ, బి.శశిరేఖ, కృష్ణవేణి, బి.శకుంతల, యం.అప్పాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మందస పోస్టుమాస్టర్‌గా భాస్కరరావు



**మందస, జూన్ 27(వార్త):** మందస పోస్టుమాస్టర్‌గా దాసరి భాస్కరరావు బాధ్యతలు స్వీకరించారు. మందసకు చెందిన ఆయన ఇక్కడనే పోస్టుమాస్టర్‌గా నియమితులు కావడం విశేషం. ఆయనకు సిబ్బంది బి.ఉమామహేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్ అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యలు పరిష్కరిస్తానన్నారు.

## గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన ఉండాలి

**పలాస, జూన్27(వార్త):** గిరిజన సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో ఎన్.వసంతకుమార్ అన్నారు. పలాస మండలం లొత్తూరు గిరిజన గ్రామంలో శుక్రవారం దర్తీ ఆబా జనభాగిదారి అభియాన్ అనే కార్యక్రమం నిర్వహించారు. గిరిజనులకు ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సందేహాలుంటే వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. అనంతరం సందేహాలను ప్రజలు అడగగా వాటికి వివరణ అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు, ఏపీవో శంకరరెడ్డి, వైద్యులు సునీల్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## వన మహోత్సవంలో కేంద్రమంత్రి..ఎమ్మెల్యే

**నరసన్నపేట, జూన్ 27(వార్త):** నరసన్నపేట ఆర్‌అండ్‌బీ కార్యాలయ ఆవరణలో అటవీ శాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పాల్గొని మొక్కలు నాటారు. వనమిత్ర సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం



**మందస, జూన్ 27(వార్త):** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యమని, ఇందుకోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. మందసలో శుక్రవారం ర్యాలీ, మానవహారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్ అని, మత్తు బారి నుంచి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటకు రావడం కష్టమని తెలిపారు. కష్టపడే ఆలోచనా విధానంపై దృష్టి పెట్టాలని, మంచివారితో స్నేహం చేయాలని, చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. బస్టాండ్ కూడలి నుంచి మార్కెట్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మందస మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మణరావు, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే అభినందన



**ఇచ్ఛాపురం, జూన్ 27(వార్త):** ఇచ్ఛాపురం టౌన్ టీడీపీ ప్రెసిడెంట్‌గా పత్రి తవిటయ్య, జనరల్ సెక్రటరీగా నందిగం కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా బత్తిన కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నీలపు వెంకటరెడ్డి, దట్టి శ్రీను, ఆసి మోహన్. సెక్రటరీలుగా శాసనం శేఖర్, పైల నారాయణ, బచ్చు సత్యరెడ్డి, ట్రెజరర్‌గా గొర్ల నాగరాజు ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గాన్ని శుక్రవారం.. విప్ బెందాళం అశోక్‌బాబు సన్మానించారు. కార్యక్రమంలో కాళ్ల జయదేవ్, నందికి జానీ, కొండ శంకర్‌రెడ్డి, ఆసి లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యుడిని దర్శించిన ఎమ్మెల్యే, ఎయిర్‌పోర్ట్ అధికారులు

**శ్రీకాకుళం, జూన్ 27(వార్త):** ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి వారిని శుక్రవారం మధ్యాహ్నం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఎయిర్పోర్ట్ అథారిటీ చైర్మన్ విపిన్ కుమార్, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ శ్రీనివాస్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ, ఈవో ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా జగన్నాథుని రథయాత్ర





**మందస, జూన్ 27(వార్త):** మందసలో జగన్నాథుని రథయాత్ర ఘనంగా ప్రారంభమయ్యింది. బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథుడు మందస బస్టాండ్‌లోని జగన్నాథ కాంప్లెక్స్ నుంచి భక్తుల పూజలు అందుకుంటూ శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గల శ్రీబాలాజీ ఆలయం వరకు రథంలో వెళ్లాడు. జగన్నాథుడు అత్తవారింటికి వెళ్తాడని భక్తుల నమ్మకం. ప్రతీ ఇంటి వద్ద రథాన్ని నిలుపగా మహిళలు పసుపు, కుంకుమ, ధూప, దీప, నైవేద్యాలతో పూజలు జరిపారు. స్వామివారి రథయాత్ర ప్రారంభం అనంతరం మరుసటి రోజు నుంచి అన్ని ప్రాంతాల్లో అవతారోత్సవాలు జరుగుతుండగా, మందసలో అందుకు విరు ద్ధంగా తొమ్మిది రోజుల పాటు స్వామివారు శ్రీబాలాజీస్వామి ఆలయంలో ఉండి, తిరిగి ఆలయానికి చేరుకున్న అనంతరం మందసలో శ్రీజగన్నాథుని దశావతారాల ఉత్సవాలు జరుగుతాయి. రాజుల కాలం నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోంది.

### రథయాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే కూన

**బూర్జ, జూన్ 27(వార్త):** బూర్జ గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర లో ముఖ్య అతిథిగా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొని, జగన్నాథ్ స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ పేరు కట్ల విశ్వప్రసాద్, మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, డీసీసీబీ చైర్మన్ శివాల సూర్యం, పేరికట్ల సేతుబాబు, తహసీల్దార్ వైవీ పద్మావతి, సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కదిలిన జగన్నాథ రథచక్రాలు

**ఇచ్ఛాపురం, జూన్ 27(వార్త):** ఉత్కళాంధ్రుల ఆరాధ్యదైవం జగన్నాథస్వామి రథయాత్ర కనుల పండువగా సాగింది. పెద్ద జగన్నాథస్వామి ఆలయం నుంచి బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథుడు సుదర్శన సమేతంగా రథంపైకి ఎక్కి ఊరేగింపుగా బయలు దేరి వెళ్లారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం మేళతాళాలతో, భజన గోష్ఠి తో జై జగన్నాథ అంటూ రథచక్రాలు కదిలాయి. గుండీచా మందిరం వరకు యాత్ర కొనసాగింది.



## అంబుగాం రైతులతో వంశధార సాగునీరు సాధన కమిటీ సమావేశం



**మందస, జూన్ 27(వార్త):** అంబుగాం రైతులతో వంశధార సాగునీరు సాధన కమిటీ నాయకులు శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంబుగాం సర్పంచ్ ప్రతినిధి తిరునగరి సవరయ్య మాట్లాడుతూ వంశధార కెనాల్ దేశిబట్టి ద్వారా తాళ్లభద్ర గ్రామం వద్ద రైల్వే లైన్ ఆనుకొని ఉన్న చెరువు మీదుగా బొడ్డపాడు చెరువు కలుపుకొని సంకుజోడు దామోదరసాగరంకు గ్రావిటీ ద్వారా నీరు అందించవచ్చన్నారు. ముడుమంచి ముకుందరావు, మాజీ ఎంఈఈవో మజ్జి బాబురావు మాట్లాడుతూ వంశధార సాగునీరు సాధన కమిటీకి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. మాజీ సర్పంచి రామన్న మాట్లాడుతూ తమరు చేస్తున్న కార్యక్రమం మంచిదని, భవిష్యత్తు తరాలకి పనికొస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మార్పు మన్మధరావు, ఉపాధ్యక్షుడు ధర్మార్పు వెంకటరావు, నల్ల హడ్డి, కొర్ల హేమారావుచౌదరి, వాయలపల్లి మాధవరావు, దుంపల వైకుంఠరావు, దేవాడ నారాయణరావు, ఉగ్రిపిల్లి సోమనాథం, మజ్జి రమణ, కొవ్వూరు దశరథి, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా జైలును సందర్శించిన ప్రధాన న్యాయమూర్తి

### ఖైదీల సత్ప్రవర్తన, బెయిల్ పిటిషన్లపై పరిశీలన

**శ్రీకాకుళం, జూన్ 27(వార్త):** ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా శుక్రవారం శ్రీకాకుళం జిల్లా ఆంపోలు ప్రధాన జైలును సందర్శించారు. ఖైదీలతో ముచ్చటించిన న్యాయమూర్తి.. వారి అభ్యంతరాలు, సమస్యలు, బెయిల్ పిటిషన్ల పురోగతిపై సమీక్షించారు. ఇప్పటి వరకు బెయిల్ కోసం దరఖాస్తు చేసిన ఖైదీల వివరాలను సేకరించారు. జైలు భద్రత, ఆహార పద్ధతులు, పరిశుభ్రతపై స్వయంగా సమీక్ష చేపట్టి జైలు అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అనంతరం నరసన్నపేట సబ్ జైలును కూడా సందర్శించిన న్యాయమూర్తి అక్కడి ఖైదీలను పరామర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్శనలో జైలు సూపరింటెండెంట్ దివాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తూరు మండల టీడీపీ ఉపాధ్యక్షుడిగా బిర్లింగి సంజీవ్

**కొత్తూరు, జూన్ 27 (వార్త):** కొత్తూరు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా నివగాం పంచాయతీకి చెందిన బిల్లింగి సంజీవరావుని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# ప్లాస్టిక్ పరిశ్రమకు ఏపీ గేట్‌వే

**-అమెరికా కంపెనీ దృష్టి శ్రీకాకుళం పై..**

**శ్రీకాకుళం, జూన్ 27(వార్త):** సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్ట్ నిర్మాణ ప్రాంత సమీపంలో ఎగ్జాన్‌మొబిల్ పరిశ్రమ స్థాపనకు అనువైన స్థలాన్ని గుర్తించేందుకు అమెరికా ప్రతినిధుల బృందం శుక్రవారం పర్యటించింది. జాయ్ వెస్ట్‌కాట్ (గ్రోత్ వెంచర్స్ ఆపర్చునిటీ మేనేజర్), సే లింలా (సప్లై చైన్ మేనేజర్), డి.పి. ప్రసన్న (ప్రాజెక్ట్ ఇంజనీర్), శ్రీజ్ రామచంద్రన్ (ఫెసిలిటీ ఇంజనీర్) లతో కూడిన బృందానికి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి వివరాలు అందించారు. ఈ పరిశ్రమ కోసం 1250 ఎకరాల స్థలం అవసరమని, దీని విలువ సుమారు రూ.83,500 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ ప్లాంటులో పాలీ ఇథిలిన్, పాలీ ప్రొపిలిన్ వంటి ఉత్పత్తులు చేయనున్నట్లు సమాచారం. పోర్ట్ నిర్మాణం, రోడ్డు, రైల్వే లింకులు, పరిసర ప్రాంత భూముల వివరాలను బృందం సమీక్షించింది. పవర్ ప్రెజెంటేషన్ ద్వారా మూలపేట పోర్ట్ అభివృద్ధి దశలను అధికారులు వారికి వివరించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుల ప్రత్యేక దృష్టితో పనులు పోర్ట్ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. అనంతరం బృందం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను అతని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసింది. పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఏపీ ఈడీబీ ప్రతినిధి రంజిత్ కుమార్, సంతబొమ్మాళి తహసీల్దార్ హేమసుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



**స్థలం పరిశీలించిన ఏగ్జిబిన్ కంపెనీ ప్రతినిధులు**

**సంతబొమ్మాళి, జూన్ 27(వార్త):** నౌపడ పరిసర ప్రాంతాల్లోని సాల్ట్ భూములను ఏగ్జిబిన్ కంపెనీ ప్రతినిధులు టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తితో కలిసి శుక్రవారం పరిశీలించారు. స్థలంతో పాటు నీరు, విద్యుత్, రోడ్డు ,రైల్వే సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ 90 వేల కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టడానికి ఏగ్జిబిన్ కంపెనీ ప్రతినిధులు స్థల పరిశీలనతో పాటు ఇతర సౌకర్యాలను పరిశీలించడానికి వచ్చారని తెలిపారు. పాలిమర్స్ ,పెట్రో కెమికల్ కంపెనీలు పెట్టడానికి అనువైన స్థలాలను పరిశీలిస్తున్నారని అన్నారు.





## ప్రజా దర్బార్‌లో పరిష్కార మార్గాలు

**శ్రీకాకుళం, జూన్ 27(వార్త):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారే స్వయంగా తెలిపితే, అధికారుల సమక్షంలోనే తక్షణ పరిష్కారం కనుగొనగలమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి బాధలను అర్థం చేసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వందలాది మంది ప్రజలు తమ తమ సమస్యలపై వినతులు సమర్పించగా, ఎమ్మెల్యే అధికారులతో కలసి వాటిని స్థలంలోనే పరిశీలించి సంబంధిత శాఖలను ఆదేశించారు. మంచినీరు, పెన్షన్, రేషన్, హౌసింగ్, మున్సిపల్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులకు తక్షణమే చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, గార మండల అధికారులు పాల్గొన్నారు. ప్రజలు తమ ఫిర్యాదులకు వెంటనే స్పందన రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాదర్బార్‌ను పౌరులు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## గేట్‌లో ఆర్జీయూకేటీ విద్యార్థిని శ్వేతశ్రీకి 241వ ర్యాంక్



**శ్రీకాకుళం, జూన్ 27(వార్త):** గేట్ – 2025 పరీక్షలో 241వ ర్యాంక్ సాధించి తమ ప్రతిభను చాటిన ఆర్జీయూకేటీ (ట్రిపుల్ ఐటీ) శ్రీకాకుళం సీఎస్ఇ విభాగ విద్యార్థిని కొమరాల శ్వేతశ్రీ ను యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ బాలాజీ శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్వేత శ్రీ తదుపరి విద్యలో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించి, విశ్వవిద్యాలయానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి” అని ఆకాంక్షించారు. శ్వేత శ్రీ పల్నాడు జిల్లా దుగ్గి గ్రామానికి చెందినవారు. గ్రామీణ నేపథ్యంలో పెరిగిన ఈ యువతి తండ్రి ఆదినారాయణ, తల్లి అరుణల ఆనందానికి అవధుల్లేకుండా చేసింది. అభినందన కార్యక్రమంలో పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, క్యాంపస్ 2 ఇన్‌చార్జ్ సాగర్, అధ్యాపకులు కోడా దిలీప్ కుమార్, నూకేశ్వరరావు, డాక్టర్ రాకోటి శ్రీనివాసరావు, డాక్టర్ గణేష్ మళ్ళా, తేజ కిరణ్, సింహాచలం తదితరులు పాల్గొని శ్వేతశ్రీ ను అభినందించారు.

## బాంద్రగూడలో స్టేట్ రీజనల్ టీం పర్యటన

**కొత్తూరు, జూన్ 27 (వార్త):** కొత్తూరు మండలం లబ్బ యూనిట్‌లో బాంద్రగూడ మారుమూల గిరిజన గ్రామాన్ని శుక్రవారం స్టేట్ రీజనల్ టీమ్ సందర్శించింది. ఈ సందర్శనలో భాగంగా క్యాడర్ 30 రకాల పంటలు, 25 కేజీల, 9 జాతులు గల 38 రోజుల వయస్సు గల పీఎండీఎస్ నవధాన్యాలు సాగును వారు పరిశీలించారు. సవర ఆనంద్ అనే రైతు గుళిరాగి నారుమడిని కూడా పరిశీలించారు. పత్తి పంటలో అంతర పంటలు ఎలా వేసుకోవాలో సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హేమసుందరావు, ప్రకాశరావు, దేవుళ్లు, డివిజన్ ఎంటీ సూర్యనారాయణ, యూనిట్ ఇన్చార్జి చిన్నమ్మి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్‌క్రాస్ ద్వారా విస్తృత సేవలు : కలెక్టర్




**శ్రీకాకుళం, జూన్ 27(వార్త):** జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా విస్తృత సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశం, అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ప్రకృతి విపత్తుల సమయంలో సంభవించిన రెడ్ క్రాస్ సేవలందిస్తుందన్నారు. గత యేడాది విజయవాడలో వచ్చిన వరదల సమయంలో రెండు ట్రక్కుల వివిద వస్తువులు పంపించి అక్కడి ప్రజలను ఆదుకున్నట్లు గుర్తుచేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తం సేకరించి అవసరమైన వారికి అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో తలసేమియా ఉన్న 28 మందిని గుర్తించి వారికి రక్తం సరఫరా చేస్తున్నట్లు వివరించారు. శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్ర స్థాయిలో మంచి పేరు ఉన్నట్లు పేర్కొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం ఈ యేడాది జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చెప్పారు. సియస్‌ఆర్ ఫండ్స్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర రెడ్ క్రాస్ ద్వారా వచ్చే నెల 9వ తేదీన జిల్లా కలెక్టర్ అవార్డు అందుకోనున్నట్లు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జగన్మోహనరావు వెల్లడించారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సంవత్సరంలో చేసిన సేవలు గూర్చి ఆయన వివరించారు. రక్తం దానానికి సహకరించిన వివిధ స్వచ్ఛంద సంస్థలు, జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలకు మెమెంటోలతో సన్మానించారు. ముందుగా యేడాదిలో చేసిన సేవలు, రక్త సేకరణకు సంబంధించి ఫోటో ప్రదర్శనను తిలకించారు. రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జాన్ హెన్రీ జూనాంట్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంవత్సరంలో చేసిన కార్యక్రమాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. రెడ్ క్రాస్ సొసైటీ పై ప్రతిజ్ఞ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ పి. జగన్ మోహన్ రావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కె.సుధీర్, ట్రెజరర్ కె. దుర్గారావు, ఎజిఎం పరిశీలకులు పార్వతీపురం మన్యం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ ఎం. శ్రీరాములు, పెంకి చైతన్య కుమార్, కె. సత్యనారాయణ, ఆర్ట్స్ సంస్థ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్ యోగాంధ్ర ఇనస్ట్రక్టర్లకు సన్మానం**

రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు యోగా కార్యక్రమంలో భాగంగా నెల రోజుల పాటు యోగాంధ్ర నిర్వహించిన ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ జగదీష్, డాక్టర్ ఉత్తమ్ రాజు, డాక్టర్ సునీల్, డాక్టర్ మోహన్ రావు, జె. చంద్రశేఖర్, ఆయుష్ సిబ్బంది, ఇన్స్ట్రక్టర్లు పాండ్రంకి మురళీకృష్ణ, తంగి స్వాతి, తదితరులకు సర్టిఫికేట్, మెడల్స్ తో సత్కరించారు. సన్మానించిన వారిలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. జగన్మోహన్ రావు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ పి. రజనీకాంత్, ఆర్ట్స్ సంస్థ సన్యాసిరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు, కొంక్యాన మురళీధర్, కొంక్యాన వేణుగోపాల్ రావు, డాక్టర్ సింధూర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా లక్షాధికారి కావాలి

**పలాస, జూన్ 27(వార్త):** ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్నదే ప్రధానమంత్రి లక్ష్యమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠరావు అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 14వ నంబర్ బూత్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పొట్నూరు తారకేశ్వరరావు అధ్యక్షతన స్ట్రీట్ కార్నర్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠరావు పాల్గొని మాట్లాడుతూ మోదీ సుపరిపాలన విధానంతో పేద ప్రజల కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. రైతులకు అనేక సబ్సిడీలు, ఉచిత బ్యాంకు ఖాతాలు, ఉచిత బియ్యం, ఆయుష్మాన్ భారత్ కార్డ్స్, ప్రతీ పేద కుటుంబానికి ఇల్లు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు



ప్రధానమంత్రి చలవే అన్నారు. కరపత్రాలను ఇంటింటికీ పంచారు. కార్యక్రమంలో మహిళా బీజేపీ నాయకులు పాలవలస మోహిని, కణితి సుమిత్రా, వల్లభ లక్ష్మీ, కణితి పావని, సంధ్యా, వనితా, యశోదమ్మ, అనసూయ, బొత్స లలిత పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546